

# డంపర్ పెళ్ళికొడుకు

బి. లలిత

అక్కగారి మాటలూ, పిల్లల అరుపులూ కలిసి సుందరానికి జోల పాట పాడుతున్నాయి. ఒత్తిగిలి నిట్టూర్చాడు....ఎంతో మంచి కల రాబోయింది. ఈ గోలలో దొరకకుండా పోయింది. అక్కయ్య ఏమిటో అంటోంది....

"రేయ్, అలా తిరిగి పడుకోడమేనా? లేచెళ్ళి తెచ్చిపెట్టరా- మళ్ళీ లేటయితే సూపర్ మార్కెట్టు మూసేస్తారు....సుందరం, లేవరా ప్లీజ్——"

"ఏమిటే ఈ కాకిగోల..." వినీ విని పించనట్టు నసిగాడు సుందరం. సెలవుల్లో కూడానా రోడ్లు కొలవడం- ఒక రోజు హాయిగా నిద్రపోదామనుకుంటే ...

'సుందరం ఈ లిస్టు పట్రాకపోతే నీకీరోజు అన్నం నీళ్ళులేవు, జాగ్రత్త' బెదిరించింది

లేచికూర్చున్నాడు సుందరం. 'అక్కా- నువ్వో రాక్షసివే నిజంగా...." అన్నాడు విసుగ్గా.

సత్య నవ్వింది. 'రేయ్- నీ కంటే పెద్దదాన్ని. కళ్ళుపోతాయి జాగ్రత్త...." అంది.

'ఆఁ- రెండేళ్ళు ముందు పుట్టావులే- నా ప్రాణాలు తోడడానికి'' అక్కగారు విసిరిన తాళంచెవి పట్టుకున్నాడు సుందరం.

'ఆ లిస్టివ్వు- బావగారితో చెప్పి నిన్ను తన్నిస్తానుగాని...." సత్య నవ్వుకుంది. వీడికి మంచి సంబంధం వకటి వెతకాలి- అనుకుంది. ఆ ఆలోచన సుందరానికి తెలిసివుంటే కొన్నివందలమైళ్ళు పారిపోయి వుండును.

'మామయ్యా, మేమూ వస్తాం ...'' అంటున్న అల్లుళ్ళకి కారులో సూపర్ మార్కెట్‌కి వెళ్ళడంకన్నా యింట్లో క్రికెట్ ఆడుకోడం ఎంతమంచిదో పావు గంటసేపు బోధపరచి బయలుదేరాడు సుందరం. టాపులేని చిన్న స్పోర్ట్సు కారు- బావగారిది- మంచి కండిషన్‌లో వుంది.

"సుందరం, ప్రేమారావు కనబడితే లిస్టివ్వు. మిసెస్ రాజేశ్వరరావుకి వద్దు. తర్వాత....ఐస్‌క్రీం తినకు. డబ్బువేస్టు'' అక్కగారి హెచ్చరికలవి వినకుండానే కారు స్టార్టుచేశాడు 'వెర్రివే నాకు ఏమీ తెలియదని నీ వుద్దేశం...'' అంటూ.

సాయంత్రం నాలుగింటికి కూడా సూపర్‌మార్కెట్‌లో అంత రష్ వుండడం చూసి ఆశ్చర్యపోతూ సత్య రాసిన

లిస్టుప్రకారం ఐటమ్స్ కొనడం మొదలె ట్టాడు.

"అమ్మో- ఏ రెండో మూడో అను కుంటే కారు చాలనన్ని సామానులు చేరాయ్" అక్కగారి మనసులో నే తిట్టు కున్నాడు సుందరం. పెళ్ళయేసరికి ఎలా మారిపోతారో అమ్మాయిలు. మొదటి కొడుకు పుట్టేవరకూకూడా అక్క ఎంతో ఫాషనబుల్ గా బట్టలూ అవీ వేసుకు తిరి గేది. రెణు పుట్టాడోలేదో ఫస్ట్‌క్లాస్ అమ్మ లక్కలా తయారయింది. ఎంతసేపూ పిల్లలూ పెంపకం- వంటలూ వార్పులూ! పలానావంట పలానావిధంగాచేస్తే తక్కువ సేపు పడుతుందా ఎక్కువ టైమవుతుందా బట్టలు ఎలా సులువుగా ఆరేయడం?

ఆలోచనల్లో మునిగిపోయి కారు దగ్గ రికి నడిచాడు సుందరం. చేతులనిండా సామానులు పట్టుకొని కార్లోకి ఎక్క దారి కోసం వెతికాడు.

వస్తున్నపుడు కారు పార్కు చేసే స్థలం లేక ఒక అంబాసిడర్‌కి ఫియట్‌కి మధ్య వున్న అతి కొంచెం స్థలంలో మూడుకార్ల తలుపులూ తియ్యడడానంత దగ్గిరగా తన కారును దూర్చేశాడ. బానెట్ మీద నుంచి దూకి బయటపడ్డాడు ఇపుడు లోపలికి ఎలా ఎక్కడం?

జాగ్రత్తగా పాకెట్లన్నీ బానెట్ మీద పెట్టి, ఒలకనివి పగలనివి అని తేల్చు కుని కొన్నిటిని లోపలికి సీటు మీదకి విసిరాడు. జాగ్రత్తగా బానెట్ మీద నుంచి సీటుమీద కెక్కి మిగతా పాకెట్లు బాక్ సీట్ మీద పేర్చాడు. కారు స్టార్టు చెయ్య బోయి ఆగిపోయాడు.

ఎదురుగా ఒక అందమైన అమ్మాయి. మొహాన్ని విసుగ్గాపెట్టి తనకేసిచూస్తోంది. సుందరం బుర్రలోకి ఒక ఆలోచన మాత్రమే దూరింది. అక్క స్నేహితురాలి పిల్ల. లిఫ్టు కోసం....

ముందుకి వంగి చిరునవ్వు నవ్వాడు. "లిఫ్టు కావాలా?" అతి తియ్యగా అడి గాడు, అక్కకిలాంటి అందమైన స్నేహి తులున్నారని ఇంతదాకా తెలియలేదేం తనకి?

"మా అక్క చెప్పింది - మీరు కన బడితే తప్పక లిఫ్టిమ్మని - రండి కారు రివర్సు చేస్తాను ఎక్కడి దుగాని ..."

ఆ అమ్మాయి తీక్షణంగా అంది 'మీ అక్క వరు?"

'పద్మావతి. టి నగర్‌లోనేగా మీరూ వుండేది' రివర్సుచేసి, దిగాడు సుందరం. ఆ అమ్మాయి తక్కువ పేవ్‌మెంటు మీదున్న సామాన్లని చూసి మూర్ఛపోయి నంత పని చేశాడు ఈమెకింత కోపం గేమిటి? ఒకవేళ పెళ్ళయిందేమో - ఛాన్సు పోయిందేమోనని ఒక క్షణం బాధపడ్డాడు.

ఆ పిల్ల యింకా తీక్షణంగా సుందరు చిట్లించింది "నేనుండేది టి. నగర్‌లోనే




గాని నాకు మీ అక్కేవరో తెలీదు మీ లిఫ్టూ అక్కరలేదు."

"మరి .... మరి .... ?"

"మీ కారు పార్కు చేసిన అందంవల్ల నా డోర్ తెరవలేక మీరొచ్చేంతవరకూ ఆగాల్సి వచ్చింది," మంచు ముక్కల్లా వణికింపేలాగా వున్నాయా మాటలు ఆ అమ్మాయి పక్కనున్న ఫియట్ తాళం తీస్తోంది.

సుందరం ఆశ్చర్యంలో మునగబోయి తేరుకున్నాడు. ఆ అమ్మాయి సామానులు కారు లోపల పెట్టి పెట్టాడు. "దేవుడా ఈ అమ్మాయి పేరు తెలుసుకునే ఛాన్సు యివ్వు" అని తనెప్పుడూ లేదని వాడించే దేవుణ్ణి ప్రార్థించాడు.

కారు తలుపు దభేలుమని వేసుకుంది. "థాంక్స్ చెప్పరా?" సుందరం లోపల ఎంతో ఆత్రంగా వున్నా బయటికి కామ్‌గా మొహం పెట్టాడు.

"అడగకుండా చేసిన పనికి థాంక్స్ చెప్తానని ఎలా ఎదురుచూసారు? మీ కారు తీసుకుంటే నేను రివర్సు చేసుకోవాలి...." కరవబోయేలా మాట్లాడుతున్న ఆ అమ్మాయి చాలా ఆకర్షించింది సుందరాన్ని.

తల అభివాదం చేస్తున్నట్లు వంచి, చిరునవ్వుతో అన్నాడు. "మళ్ళీ మీ పరిచయ భాగ్యం దొరకుతుందా?"

ఆ అమ్మాయి తలుపు తెరిచి విసురుగా దిగి సుందరం కారెక్కి స్టార్టు చేసి ముందుకు పోనిచ్చింది. తన కారును రివర్సుచేసేందుకు చాలిన స్థలం వుండేలా ఆపి, దిగి తన కారుకేసి నడిచింది. డోర్‌కి అడ్డంగా వున్న సుందరాన్ని మోచేత్తో పక్కకి తోసి సీట్లోకి ఎక్కింది. సుందరం

తెల్లబోయి చూస్తూ వుండగానే, కారు రివర్స్ చేసుకుని ట్రాఫిక్ లో కలిసి పోయింది

సుందరం తెరుచుకుని వుండిపోయిన నోట్లోకి ఒక ఈగ దూరే ప్రయత్నం చేస్తే మెలకువచ్చి కళ్ళు నులుముకుని పక్కనున్న ఐస్ క్రీం షాపులోకి దూరాడు.

కోన్ ఐస్ క్రీం సగం అయ్యాక జరిగిన విషయాలని తన్ని పెదడు ఒక వరసలోకి తెచ్చి 'సుందరేశ్వర్—నీకు బుద్ధిలేదు." అని ఒక సర్టిఫికెట్టు పారేసింది

'నాకు తెలుసు లెద్దూ" అనుకున్నాడు సుందరం. ఈ అమ్మాయి టి నగర్ లో నేగా వుంటోంది? మళ్ళీ మీటయ్యే అవకాశాలు వున్నాయి. రేపట్నుంచి గోడ్లు సర్వే మొదలెట్టాలి అక్కకీ విషయం చెప్పే ప్రయత్నం చెయ్యాలనుకోలేదు సుందరం. ఆ విషయం మాట అలావుంచి వేళాకోళం చేసి చంపుతుంది.

ఆ తర్వాతో నాలుగురోజుల పాటు ఆ అమ్మాయికోసం టి. నగరంతా వెదికాడు బావగారిని బ్రతిమాలి—అక్కతో చెప్పనివి వొట్టేయించుకుని విషయం చెప్పి కారు అరువు పుచ్చుకున్నాడు అల్లుళ్ళని కార్లో తిప్పేమిషతో రోజూ అన్ని వేళల్లోనూ టి. నగరంతా చుట్టాడు. అంతా వేస్ట్. ఆ ఫియట్ కారు, ఆ అమ్మాయి కావి కన్పించలేదు. కారు పెట్రోలు కి దగ్గరున్న డబ్బంతా ఖర్చయిపోయింది. ఆ ప్రయత్నం మానేద్దామని నిర్ణయించుకున్నాడు.

ఆ తర్వాడు ఒక స్నేహితుడిని ఢిల్లీకి పంపించడానికి ఎయిర్ పోర్టుకి వెళ్ళాల్సి వచ్చింది. చేతిలో డబ్బుల్లేవు గదాని ఎగ్గొడదామంటే, వాడు టాక్సీలో వచ్చి కూర్చున్నాడు. "తయారుకా వెళ్దాం" అని వాడిని కూర్చోబెట్టి అక్కగారిని కాకాపట్టి ఏదిరూపాయలు పుచ్చుకున్నాడు. త్వరత్వరగా తయారయి బయల్దేరాడు.

స్నేహితుడిని ప్లేనెక్కించి, "హమ్మయ్య" అనుకుని గట్టిగా ఊపిరి పీల్చబోయి ఎదురుగుండా లాంజ్ లో మూల సోఫామీద ఆ అమ్మాయిని చూసి ఆగిపోయాడు

అదే అమ్మాయి దే నీలం పలి ఫెంటాలు లేత నీలం బుట్టచేతుల టాప్- అదే రెండు జడలు అదే స్ట్రా హాట్— అయితే ఈసారి ఆ మొహం వ్యంగ్యంగా.

ఆ అమ్మాయి చూపులు సుందరంమీద పడ్డాయి. ఒకక్షణంలో ఆ మొహం ఆనందంగా మారిపోయింది. పలకరింపుగా నవ్వి లేచి నిలబడింది. సుందరం ఆశ్చర్యపోయి, చూపులు ఆ అమ్మాయి మీదనుంచి పక్కకి తిప్పేశాడు. ఎవరో అనుకుంది కాబోలు అంది మెదడు.

అదే సోఫాలో ఇద్దరు పెద్దవైజు ఆడవాళ్ళు కూర్చున్నారు, ఆ అమ్మాయి వాళ్ళతో ఏదోచెప్పి మళ్లీ తనకేసి తిరిగింది. బంధు

వులేమో సుందరం మళ్లీ ఆ అమ్మాయి మీదనుంచి కళ్ళు తిప్పుకున్నాడు.

లాంజ్ అంతా చూసి మళ్ళీ ఆ అమ్మాయికేసి తిప్పాడు కళ్లని. ఆ అమ్మాయి సినిమాల్లో హీరోయిన్‌లాగా మనుషుల్ని తప్పించుకుంటూ తనకేసి హుందా నడకతో వస్తోంది.

తనకో ఆరడుగుల దూరంలో వుండగా బండిచక్రమంత హాట్‌ని తీసి ఊపుతూ చేతులు చాపింది. "ఆనంద్" అంటూ. సుందరం ఆశ్చర్యపోయాడు. ఈ పిల్లకేమన్నా పిచ్చా అనుకున్నాడు.

ఆ అమ్మాయి సుందరం దగ్గరగా వచ్చి నవ్వుతూ బుగ్గమీద చిన్న ముద్దు పెట్టుకుంది. తర్వాత అతనికేసి జాలిగా చూసి- "ప్లీజ్, నవ్వుతూ మాట్లాడండి" అంది. సుందరం అర్థంటుగా చేతిని గిల్లి చూసుకున్నాడు, కలా నిజమా తెలడానికి.

"ఏమిటి?" అన్నాడు చిన్నగా నవ్వి, "థాంక్స్" అంది. "చూడండి మీరు కొత్తసేపు నటించాలి, ఆనంద్‌లాగ. ఆనంద్ రాలేదంటే మా అత్తయ్యవాళ్ళు బాధపడతారు" అంది.

"స్టాప్-ఆనంద్ ఎవరు? నటించడమేమిటి? మీ అత్తలెవరు?" సుందరం యింకా నవ్వుతూనే వున్నాడు. ఆ పిల్ల విస్సహాయంగా చూసింది.

"ఆనంద్ నాకు మూడొంతులు కాబోయే భర్త. మా అత్తలే చిన్నప్పట్నించి నన్ను పెంచారు వాళ్లు చూడకపోతే బాగుండదు. వాళ్లు యిక్కడున్న వారం రోజులూ ఆనంద్ తప్పించుకు తిరిగాడు. వాళ్లీరోజు వెళ్లిపోతున్నారు. డింపడానికైనా వస్తానన్నాడు. ఇంకా రాలేదు. అరగంటే వుంది, వెళ్ళిపోయే లోపల ఆనంద్‌ని చూడకపోతే వాళ్ళిదరూ బాగా నొచ్చుకుంటారు. మీరు ఆనంద్‌లా నటించాలి. ప్లీజ్...."

పాఠం అప్పచెప్పేసింది. తర్వాత ఊపిరి పీల్చుకొని "ఆ రోజలా ప్రవర్తించాను. సారీ ప్లీజ్, యీ వొక్క హెల్ప్ చెయ్యండి..." అని బ్రతిమాలింది.

సుందరం జాలిపడ్డాడు. 'తర్వాత పెళ్ళప్పుడు ఏం చేస్తారు?' అనడిగాడు. "నాకున్న ఏకైక బంధువులని అవమానించి చులకనగా యిలా చూసేవాడిని చేసుకోను నేను. ఒక్కక్షణం అనాడు కోపంగా వున్న అమ్మాయిగా మారిపోయింది. తర్వాత బ్రతిమాలుతున్నట్టు చూసింది. "ప్లీజ్! ఈ చిన్న సహాయం చెయ్యండి. నాకు ఆనంద్ లేకపోయినా గొడవలేదు. కాని మా మధ్య కలతలున్నాయంటే అత్తలు బాధపడతారు, ఇంతవరకూ చూడలేదుగా ఆనంద్‌ని. అందుకే ధైర్యంగా మిమ్మల్ని అడుగుతున్నాను.

సుందరం మెుంకి, సోఫా దగ్గరికి నడిచాడు. 'ఆనంద్ పనేమిటి మిమ్మల్నేమని పిలవాలి?"

రిలీఫ్‌తో ఆమె కళ్లు మెరిశాయి. "ఆనంద్ కవి. రచయిత, పనేమీలేదు. మా గాంగువి పట్టుకునివేళ్లాడుతాడు నా పేరు అనుపమ. అనూఅంటాడు ఆనంద్. నేను మిమ్మల్ని నువ్వు అంటాను. మీరూ అంతే" అంది త్వరత్వరగా.

సుందరం తలూపాడు. ఎద్వెంచర్లంటే సరదాగాబట్టి, ఈ విషయాన్నో ట్టుపడదా మన్న కుతూహలం అతనికి ఎక్కువ యింది ఆతని మొహదు చిన్నగా ఆ ఆనంద్‌నీమె చేసుకోకపోతే నీకో చాన్సుంది" అంది.

"ఆ విషయం తర్వాత. మొదట ఈ సహాయం చేసి పెడదాం," అనుకున్నాడు.

"అత్తా, ఆనంద్...." సంతోషంతో మాటలు రానట్టుంది అనుపమ మొహం. చిరునవ్వుతో అనుపమకేసి చూసాడు సుందరం. మెడిడు ఆన్ యువర్ మార్క్స్. గెట్ సెట్-గో అంది. గట్టిగా ఊపిరి పీల్చి అనుపమ అత్తలకేసి చూసి మర్యాదగా నవ్వాడు.

"నమస్కారమండీ, మరీ లేటయి పోయానా?" అని మొదలెట్టాడు. 'మీ రిన్నాళ్ళూ ఊళ్ళో వున్నా రావడం కుదర లేదండి .... ఈ రోజైనా ఎలాగేనా మిమ్మల్ని చూడాలని...."

అనుపమ అత్తలిద్దరికీ సుందరం మొదటి చూపులోనే నచ్చాడని తెలిసి పోయింది వాళ్ళ చూపుల్లోనే. "దానికేం నాయినా, నీ పని నీకు ఉంటుంది గదా. అసలు నిన్ను చూడడం పడదేమో అనుకున్నాం. అనుపమ చెప్పినట్టే వున్నావు ... " వగైరా వగైరా మాట్లాడడం మొదలెట్టారు

అయిదు నిమిషాల్లో సుందరం "రండి, కాఫీ తాగుదాం" అని రెస్టారెంటుకేసి దారితీశాడు. అనుపమ కృతజ్ఞతగా చూసింది సుందరంకేసి కాని అత్తలిద్దరితోనూ ఆవకాయల్లో రకాలను డిస్కస్ చేస్తూ సుందరం ఆ చూపులని మిస్సయ్యాడు.

సుందరానికి అత్తలిద్దరూ నచ్చారు. సరదాగా మాట్లాడుతూ, మారుతున్న కాలంతోబాటు మారుతున్నవాళ్ళు అనుపమని ఎంత ప్రేమగా పెంచారో, విని ఆశ్చర్యపోయాడు-సుందరం అనుపమకి తల్లితండ్రి పోయినపుడు వీళ్ళిద్దరే ఆమెను చేరదీశారట........

కాఫీ టిఫినులు అయేసరికి సుందరానికి అత్తలు చాలాకాలంనుంచి తెలిసినవాళ్ళని పించింది. "అలా రెండు నిముషాల్లో వస్తాను" అంటూ రెస్టారెంటునుంచి బయట పడ్డాడు. అయిదు నిముషాలలో కొన్ని పత్రికలూ పళ్ళు పట్టుకొచ్చాడు, "నాకు కొంచెం పనుంది. ప్రయాణం సుఖంగా జరుగుతుందని ఆశిస్తున్నాను" అన్నాడు సీరియస్‌గా.

సుందరానికి అత్తలిద్దరూ ఎంత నచ్చా



రంటే, అనుపమకి వారి కోడలవడమే పెద్ద క్వాలిఫికేషనుగా భావించడం మొదలెట్టింది అత్తవి పెదదు. ఆ అమ్మాయి గొడవలు ఆమెవి, అనవసరంగా స్నేహాలు పెంచుకుంటే తర్వాత ఎదురు దెబ్బలు తగులుతాయి అని హెచ్చరించింది. సుందరం దాన్ని పాటించాడు,

అత్తలు సుందరానికి చాలా ప్రేమగా వీడ్కోలిచ్చారు. 'ఈసారి మేం మద్రాసు వస్తే తప్పకుండా మమ్మల్ని చూడటానికి రావాలి నువ్వు అనూ మా కసలు మద్రాసు చూపించలేము నువ్వే చూపించాలి. అనూ జాగ్రత్త. దానికేం తెలియదు. అంతా అమాయకం .... " వగైరా వగైరా చెప్పారు. అనుపమ సుందరంతోబాటు నడిచింది.

జ్యోతి

'చాలా థాంక్స్. మధ్యలో వెళ్ళిపోతారేం?' అంది సుందరం నవ్వాడు. "మీ ఆనంద్ లాగే చేసి వుండును కదూ?" అన్నాడు అనుపమ తలూపింది. "మళ్ళీ ఎప్పుడు కలుసుకుంటాం" నాలిక చివరి దాకా వచ్చిన మాటలని ఆపుకున్నాడు సుందరం. 'లిఫ్టిస్తావా?' అనబోయిన మాటలని ఆపేసుకుంది అనుపమ. అది సుందరానికి తెలియ లేదు. "గుడ్‌బై" అన్నాడు సుందరం. అనుపమ వెనక్కి తిరిగింది. లాంజ్‌కేసి నడుస్తూ కళ్ళు తుడుచుకుందని సుందరంకి తెలియ లేదు

సుందరం వెళ్ళిపోయాడు.

రెండు రోజుల తర్వాత .... సత్య వినుక్కుంటోంది. 'ఇంతకర్ణుడి తమ్ము

డివి తయారయావురా నాకు. లేచి ఏదేనా పని సాయం చెయ్యరాదూ పార్టీ గురించి నాలుగు రోజులున్నించి మొత్తుకుంటున్నాను గదా-అసలేమాత్రం యింట్రస్టు చూపించవేంరా? మీ బావగారూ ఏమీ చెయ్యరు నువ్వూ హెల్ప్ చెయ్యవు. ఈ రాక్షసులిద్దరితోనూ ఎలా చచ్చేదిరా నేను?'

సుందరం వ త్తిగిలి సత్య కేసి చూశాడు. మంచి కల అనుపమతో బీచిలో వున్నట్టు రాబోయింది. ఈ గోలలో దొరకకుండా పోయింది. "ఏం చెయ్యమంటావిపుడు?" అసలు కుతూహలం లేదు ఆ కంఠంలో.

సత్యకి అమాంతం తమ్ముడిమీద ప్రేమ పుట్టుకొచ్చింది. 'నీకు పెళ్ళి చెయ్యాలనుకుంటున్నానురా. ఈ రోజు పార్టీకి నలుగురు ఎలిజిబుల్స్ వస్తున్నారు. చూసుకో-ఎవరో ఒకరేనా నచ్చకపోరు' అంది ప్రేమగా.

సుందరం మాట్లాడలేదు. నాకు ఇపుడే పెళ్ళి వద్దు. పిరుచుకు పడలేదు! కారు తాళాలూ చెప్పులూ వెదుక్కున్నాడు. "ఆ లిస్టు యిక్కు-సామానులు పట్టుకొస్తాను" అన్నాడు.

లిస్టు అందిస్తూ సాయంత్రం ఆరు లోపల ఆ గడ్డం అదీ తీయించేసి శుభ్రంగా స్నానం చేసి తయారవమని హెచ్చరించింది సత్య. సుందరం నోరు విప్పలేదు. సత్య అనుమానంగా చూసింది.

సుందరం, ప్రేమలో పడ్డావా?" సుందరం ఎర్రబడిపోయి "నీ మొహం" అని వినిపించీ వినిపించనట్లు సణిగాడు. సత్య పార్టీకి రాబోయే అమ్మాయిలలో సుందరానికి ఎవరు వచ్చుతారన్నది ఆలోచించసాగింది.

సూపర్ మార్కెట్ అంతా తిరిగి, క్యూలలో నించుని నించుని, జబ్బు అవతారంతో బాటు నిజంగానే జబ్బు చేసినట్టు ఫీలవసాగాడు సుందరం. సామానులు కార్లో పడేసి కారు స్టార్టు చెయ్యబోతూ తలెత్తాడు.

'లిఫ్టిస్తారా?' సంకోచిస్తూనే నవ్వింది అనుపమ. సుందరం కళ్ళు నులుముకుని, అరచెయ్యి గిల్లి చూసుకుని నిజమే అని తేల్చుకున్నాడు

అతని జవాబు కోసం ఆగకుండా ఎక్కి సర్దుకుని కూర్చుంది అనుపమ. అతని చేతిమీద చెయ్యి వేసింది.

"ఏమిటిలా మారిపోయారు? ఆ గడ్డం ఆ గురూ పర్దు వెనక చిరుగు పట్టేసింది తెల్సా-ఆ గళ్ళ లుంగీ ఏమిటీ సినిమాల్లో గూండాలాగా? వొంట్లో బాగా లేకపోతే పడుకోరాదూ' చనువుగా, ప్రేమగా మందలిస్తున్న ఆ కంఠం తన కలలోదేనా, నిజమూ తెలియక సుందరం తికమక పడ్డాడు.

"మా అత్తలు ఉత్తరం రాసి గ్రీన్ సిగ్నలిచ్చేసారు ఆనంద్ మరునాడు వచ్చి సారీ చెప్పుకుందామని చూశాడు. నేను గుడ్‌బై చెప్పేశాను. మా అత్తకీ అంతా వివరిస్తూ రాయాలి. మీపేరేమిటి?' అంది

సుందరం కేసి ప్రతిమా లుక న్నట్టు చూసింది. "ఏమైనా చెప్పండి టెంపరరీ పెళ్ళికొడుకు గారూ ... అలా చూడకండి," అంది.

సుందరం నోట మాట రాలేదు. అనుపమ చేతివేళ్ళు లెక్కపెడుతూ కూర్చున్నాడు.

"ఏమండీ-నాకో హెల్ప్ చేస్తారా? ప్లీజ్ ...'. అనుపమ కళ్ళు కొంటెగా మెరిశాయి. ఏమిటన్నట్లు చూశాడు సుందరం,

'నన్ను పెళ్ళి చేసుకోండి' సుందరం నవ్వేశాడు, "అయితే ఆ రోజు రూడ్‌గా మాట్లాడినందుకు సారీ చెప్పు" అన్నాడు.

"సారీ, వెరీ సారీ, వెరీ వెరీ సారీ వెరీ వెరీ వెరీ సారీ' అనుపమ నవ్వింది

"మీ కోసం ఆ రోజు తర్వాత ప్రతి మధ్యాహ్నం సూపర్ మార్కెటులో కాపు కాశాను. అక్కడి వాళ్లు నాకు పిచ్చని నిర్ణయించుకున్నారు. అన్నట్టు మీకో రహస్యం చెప్పాలి....'

"మై టెంపరరీ ఫియాన్సీ - ఐ లవ్ యూ...'

• • •

"అక్కా - నీ ఎలిజిబుల్స్ అక్కర్లేదు, వాళ్ళకి నా గురించి ఏమీ చెప్పకు" కార్లోంచి సుడిగాలిలా బాత్రూం కేసి పరిగెట్టాడు సుందరం,

'ఆ సామానులు తెచ్చావా? అసలేమయింది నీకు," సత్య ప్రశ్నకి జవాబు దొరకలేదు, వీడికి పెళ్ళి చెయ్యకపోతే లాభం లేదు అని యింకోసారి నిశ్చయించుకుంది.

పార్టీ సమయానికి ఎలిజిబుల్స్ నలుగురికీ మీకోసం మంచి పెళ్ళికొడుకుని చూపిస్తానని చేసిన ప్రామిస్ సత్య నిలబెట్టుకోలేక పోయింది. కానీ సుందరం బీచ్‌కి తీసికెళ్తానని తన టెంపరరీ పెళ్ళి కూతురికి చేసిన ప్రామిస్ నిల్పుకున్నాడు వచ్చినది మధ్యాహ్నమే అయినా తన కలని నిజం చేసుకున్నాడు.

★